

'వాడి పేరేమో, ఈ రిజర్వ్‌డ్‌లిస్టులో ఉంది కాని వాడు మాత్రం కనిపించటం లేదురా!' బెజవాడ స్టేషన్లో దామోదరావు రామలింగంతో అన్నాడు, కొంచెం ఆశ్చర్యపోతూ.

'ఆ అబ్బాయి మీ ఫ్రెండా? రాత్రి ఒకసారి లేచి వెళ్లాడు. మళ్లీ కనిపించ లేదు. ఇక్కడే ఎక్కడేనా ఉన్నాడనుకున్నాను. అదిగో అతని సామానుకూడా అక్కడే ఉందే!' అన్నాడు సామాను దింపించి కూలిని కుదుర్చుకుంటున్న ఒక నడివయస్సు మనిషి.

'అలాగండీ! పోరే దామోదరం రిపోర్టిద్దాం రారా!—' రామలింగం, దామోదరం తమతో మాట్లాడిన వ్యక్తితో స్టేషన్ మాస్టరు ఆఫీసు వయిపు నడిచి వెళ్లారు. 'అతను మా ఫ్రెండండి. మెడ్రాసులో చదువుకుంటున్నాడు, ఇంజనీరింగ్ కాలేజిలో. సెలవులకి ఇంటికెడుతూ ఇక్కడ రెండ్రోజులుండి పోదామనుకున్నాడు. ఏమిటో...'

* * *

పెద్ద బ్రేకుల చప్పుడుతో రయిలు బండి నెమ్మదిగా ఆగింది. తలుపుదగ్గరే మంచునిఉన్న సూరి కిందకి దిగాడు. అప్పటికి మధ్య రాత్రి దాటింది. బాగా వెన్నెల కాస్తోంది. ముందు పెట్టెల కొన్నిటి దీపాలు పసుపుపచ్చగా వెలుగుతున్నాయి. దూరంగా ఇంజన్ బుస వినిపిస్తోంది. వెన్నెలలో ఆవిరి, పొగస్పష్టంగా కనిపిస్తున్నాయి. బండి ఆగటంతో కొందరు ప్రయాణీకులు దిగుతున్నారు. అసలు ఎందుకు ఆగిందో సూరికి అర్థంకాలేదు. అది పెద్ద బయలు ప్రదేశం. ముందు స్టేషన్‌కాని సిగ్నల్‌కాని కనిపించటంలేదు ఎవరో పొరపాటున గొలుసు లాగిఉంటారని ఊహించాడు సూరి. తనది ఆఖరి పెట్టె. రయిలు బండి చిట్టచివర నుంచుంటే ఎలా ఉంటుందో, అనిపించింది సూరికి హటాత్తుగా. పెట్టె వెనక వయిపుకి నడిచి వెళ్లాడు. అనాలోచితంగా మరి కొంత దూరం పట్టాల వెంబడే నడిచి వెళ్లాడు. వెనక్కి తిరిగిచూశాడు. దూరంగా ఏవో మాటలు, ఇంజన్ బుసలు సన్నగా వినిపిస్తున్నాయి. బండి గభాలున బయులుదేరి వెళ్లిపోతే తను ఈ చోట ఒంటరిగా ఉండిపోతాడు! ఈ ఊహకి సూరి నవ్వుకున్నాడు. చుట్టూ కలయచూశాడు. అది చాలా చదును ప్రదేశంగా కనిపించింది. వెండి వెన్నెలలో తెల్లగా మెరుస్తోంది.

అక్కడక్కడ చెట్లు నల్లటి పొదలలాగ కనిపిస్తున్నాయి. పరధ్యాన్నంగా మళ్లీ ముందుకి సాగిపోయాడు సూరి. మూడు నాలుగు అడుగులు వేశాడోలేదో కాలు బిడ్డీలో ఇరుక్కుని బోర్లా పడ్డాడు. ఏదో నుదుటికి గట్టిగా కలిగింది...

* * *

సూరికి స్పృహ వచ్చేసరికి ఒక క్షణం తను రయిలుపెట్టెలో ఉండటానికి బదులు కంకర్రాళ్ల మీద చెంప ఆనించి ఎందుకు పడుకున్నాడో అర్థంకాలేదు. కాని వెంటనే జరిగినదంతా జ్ఞాపకం వచ్చింది. గాభరాగా లేచి చూశాడు. రయిలుబండి కనిపించలేదు. కంగారుగా కొన్ని గజాలు ముందుకి పరిగెత్తాడు. తర్వాత కోలుకుని చేతిగడియారం చూసుకున్నాడు. రెండుగంట కావస్తోంది. అంటే, తను ఇక్కడ అరగంట, ముప్పావుగంటకి పయిన స్పృహ తప్పి పడి ఉన్నాడన్నమాట! నుదురు తడిమి చూసుకున్నాడు. పెద్ద బొప్పి కట్టింది. మొదటి కొద్ది క్షణాలలో తను గమనించలేదు కాని తల భారంగా పోటుగా ఉంది. పెద్దగాయం తగలలేదు కాని తనిప్పుడు ఏమిచెయ్యాలి?

'ఉత్తినే కంగారుపడి లాభం లేదోయ్!' అని తనతో తనే చెప్పుకున్నాడు. రుమాలు బయటికి తీసి మొహం అంతా శుభ్రంగా తుడుచుకున్నాడు.

—చుట్టుపక్కల ఏమయినా ఊరు ఉంటే ముందుకు అక్కడికి పోవటం మంచిది!—వలుదిక్కులా చూశాడు. ఒక వయిపు సన్నగా, నీలంగా ఏదో కాంతి కనిపిస్తోంది. గ్రామంలో గాస్‌లయిటు వెలిగించి ఉంటారు, అనుకుని అటు బయలుదేరాడు. వెన్నెలలో దారి సులభంగానే కనిపిస్తోంది. జోరుగా వీస్తున్న గాలి తల భారం మరపింప చేసేట్లుంది.

దగ్గరికి వెళ్లేకొద్దీ వెలుగు అధికం అవుతోంది. వెలుగుతోబాటే ఏదో ఒక శబ్దం కూడా వినిపిస్తోంది. పెద్ద మోటారు పని చేస్తూంటే వచ్చే మోతలాగా ఉంది. అంతా దట్టంగా ఎదిగిన చెట్ల సమూహం వెనక నుంచి వస్తున్నట్లుంది

— ఊరేదీ కనిపించటం లేదేమిటీ!— అనుకుంటూ సూరి నడక వేగం హెచ్చించాడు. నాలుగయిదు నిముషాల్లో చెట్లగుంపుని ప్రవేశించాడు. అక్కడ కనిపించిన దృశ్యం చూసి అదిరిపడ్డాడు.

• • -

చెట్లగుంపు అవతల చిన్న బయలు ప్రదేశం వొకటి ఉంది. దాని మధ్య సుమారు డెబ్బయి, ఎనభయి అడుగుల వెడల్పు ఉన్న పెద్ద పళ్ళెంలాంటి వస్తువు ఒకటి ఉంది. ఏదో వెండిని పోలిన లోహంతో చేసి ఉండేమో వెన్నెల కాంతిలో, దాని మధ్యనే ఉన్న గాజు గోపురం లాంటి నిర్మాణంలో నుంచి వస్తున్న నీలం వెలుగులో విచిత్రంగా మెరుస్తోంది. దాని అంతర్గర్భంలో నుంచి వస్తున్నట్లుంది ఏదో తుమ్మెదల ఝుంకారం పోలిన శబ్దం. ఆ శబ్దానికి నేలకూడా అదురుతున్నట్టు ఉంది. సూరి తలంతా దిమ్మెక్కిపోయి నట్లుంది.

పళ్ళేనికి సూరి నుంచున్న వయిపువే రెండుమూడు ఆకారాలు నేలమీద కదులుతున్నాయి, చూడటానికి మనిషి ఆకారాల లాగే ఉన్నాయి. కాని, విచిత్రమయిన కవచాలేవో తొడుక్కున్నట్లనిపించింది సూరికి. వీటివల్లనేనేమో బొమ్మలలాగ పట్టిపట్టి కదులుతున్నట్లున్నాయి.

సూరికి భయం వేసింది. చల్లగా అక్కడినుంచి జారుకుందా మనుకున్నాడు. వెనక్కి తిరిగి ఒక్క అడుగు వేశాడో లేదో కాలికి ఏదో కొమ్మ అడ్డుతగిలి గభాలున కిందపడ్డాడు. హడావుడిగా లేచేసరికి తన చుట్టూ నాలుగు ఆకారాలునుంచుని ఉన్నాయి. మరుక్షణం ఒక ఆకారం అతని మీదకి టార్చివంటి దీపం ఒకటి వేసింది. సూరికి నోటమాట రాలేదు. అలాగే నుంచుని ఉండిపోయాడు. కొంత కాలం గడిచింది. అది ఒక నిముషానికి తక్కువే ఉన్నా ఒక యుగంలాగ తోచింది సూరికి. తర్వాత ఒక ఆకారం అతన్ని తమ యంత్రం వంక నడవ మన్నట్లుగా సంజ్ఞ చెయ్యటం గమనించి అటు కదిలాడు.

అయిదు నిముషాల తర్వాత సూరి వలయాకారం కల చిన్న గదిలో కూర్చుని ఉన్నాడు. 'గోడ' చుట్టూ కూర్చునేందుకు మెత్తటి ఆసనం వేసిఉంది— తలుపు దగ్గర [illegible] గాజువంటి దానితో చేసి ఉంది. లోపలివైపు కాంతి చాలా లేత నీలపురంగు కలిగి ఉంది. తన ఎదురుగా ఒక 'వ్యక్తి' కూర్చుని ఉన్నాడు. అతని పక్కనే మరొక 'వ్యక్తి' నుంచుని ఉన్నాడు. ఇద్దరూ మానవాకారం కలిగే ఉన్నట్లు కనిపిస్తున్నారు కాని 'చర్మం' మాత్రం పసుపురంగులోనూ, 'కళ్ళు' పిల్లికళ్ళ రంగులోనూ, 'జుట్టు' ముదురు ఊదా రంగులోనూ ఉన్నాయి. పెదిమలు ఏ మాత్రం కనిపించనంత సన్నగా ఉన్నాయి. 'ముక్కు'కి ఒక ద్వారమే ఉన్నట్లుంది.

నుంచున్న వ్యక్తి తడుముకుంటూ నెమ్మదిగా మాట్లాడటం ప్రారంభించాడు. 'నువ్వు ఇక్కడికి ఎలా వచ్చావు? నీతో ఎంతమంది ఉన్నారు?' భాష ఇంగ్లీషు! అతని కంఠం స్వరం బాగా కీచుగా ఉంది.

'నేనొక్కడినే దారితప్పి ఇలా వచ్చాను' అన్నాడు సూరి కూడా నెమ్మదిగా. ప్రశ్నలు వేసిన వ్యక్తి కూర్చున్న వ్యక్తితో ఏదో



వాయిదాల చెల్లింపు పద్ధతిన ట్రాన్సిస్టర్లు



రూ. 255 విలువ గల 'ఎవరెస్ట్' 3 బ్యాండ్ ... ట్రాన్సిస్టర్ ...

రూ 25/- చెల్లించే పద్ధతిన తెప్పించుకోండి.

JAPAN AGENCIES (AP 77)
Post Box 1194, Delhi 6

టెరిలిన్ వస్త్రములు

టెరిలిన్ పాంటు మరియు షర్టు వస్త్రములు (1.25 & 2.25 మీ.) రెండున్ను కలిపి ధర రు. 28.50 లకే అమ్మబడును. V.P.P. చార్జీలు రు.2.50 అదనం

ARVIND AGENCIES (APW-40).
P. O. Box 1408, Delhi-6.

రెండు రకాలు

Licensed under M & T. P. Act — Rule (83)

... - Tonic Pills&Oil

... (1) ... 20 ... .32 ... .47 ... M.O ... వి. పి. లేదు.

... (Estd 1904)

New ...

హైదరాబాద్ — 36 ఆం. ప్ర.

తెల్ల వెంట్రుకలుండవు

... "... " ఆయుర్వేదిక్ ... ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగామార్చును. ... 1000 ... మాకు వ్రాసియున్నారు. ... ధర రు. 10/-.

Bengal Ayurved Bhawan (55)
P.O. Katri Sarai, (Gaya)

దూరప్రయాణం

చెప్పాడు. అతను మళ్ళీ ఏదో అన్నాడు.

'మేము 'డక్కా ఎ' అనే గ్రహం నుంచి వస్తున్నాము. దారిలో మా విమానం చెడిపోయి ఇక్కడ ఆగాము. కొంత కాలంగా మీ గ్రహం మా పరిశీలనకింద ఉన్నది. మా శాస్త్రజ్ఞులు మీ భాషలని కొన్నిటిని యంత్రాల ద్వారా అనుశీలించి నేర్చుకున్నారు. ఇక్కడి జీవులతో సాన్నిహిత్యం మా ఆరోగ్యానికి ప్రమాదకరమని, వాతావరణమే మా ఊపిరి తిత్తులకి మంచిది కాదని మా శాస్త్రజ్ఞుల అభిప్రాయము మీ లోకంతో వారివల్ల తెలియని వాటిని ధ్వంసం చెయ్యటానికి ప్రయత్నించే అలవాటు మాకులేదు. మీ కాల పరిమాణంలో చెప్పాలంటే మరొక గంటలో ఈ చోటుని వదిలి వెళ్ళిపోబోతున్నాము. నిన్ను మాతో బాటే తీసుకు పోవటానికి నిశ్చయించుకున్నాము –'

'వెహాతోవా! నేను సెలవుకి బెజవాడ మీదుగా మా ఇంటికి పోతున్నాన్! ఇదేమిటీ అన్యాయం? నన్ను దింపెయ్యండి– ?' అని అతనిమాటకి అడ్డువచ్చాడు మూర్తి.

* * *

'చెయ్యవలసినదంతా చేస్తూనే ఉన్నాము కాని పేపర్లో కూడా ఒక ప్రకటనవేస్తే బాగుంటుంది. ఫోటో కూడా వేస్తే సరి!' అన్నాడు పోలీసు అధికారి. 'ఒకవేళ ప్రమాదవశాత్తు బండిలోనుంచి పడిపోతే ఈపాటికి తెలిసే ఉండేది. ఈదారిమీద చాలా బళ్ళు వెళ్ళి వస్తూ ఉంటాయి. మతి మరుపువచ్చి ఏ స్టేషన్లోనయినా దిగి వెళ్ళిపోతే చాలా కష్టం!'

* * *

'నువ్వు అభ్యంతరం చెప్పి ప్రయోజనం లేదు. మాతో వచ్చి తీరవలసిందే! కారణం మీకు చెప్పనవసరం లేకపోయినా చెప్తున్నాను విను: ఆ విధంగానయినా ఎదురు చెప్పకుండా చెప్పినట్లు చేస్తావేమో! మేము మా గ్రహం నుంచి ఈ నక్షత్రమండలం లోనే ఉన్న మరొక గ్రహానికి వెడుతున్నాము. దారిలో దిగటంకాని, అనుమతి లేనిదే ఏ గోళంమీది జీవులతో సాన్నిహిత్యం కాని వీలులేదని మా ప్రభుత్వంవారు శాసించారు. ఇప్పుడు అనుకోకుండా నువ్వు మాకు తగిలావు. మేము వెళ్ళే గ్రహంలో మా అధికారులకి జరిగినదంతా చెప్పి వారి ఆజ్ఞానుసారం నడుచుకోవలసి వస్తుంది...' అన్నాడు 'డక్కా ఎ' నుంచి వచ్చిన వ్యక్తి.

మూర్తికి ఏమవాలో తెలీలేదు. ఒకటి రెండు క్షణాలు ఆలోచించి అమాంతంగా లేచి బయటికి పారిపోతే? కాని, తలుపు వేసి ఉంది!

'నువ్వు సరిగ్గా నడుచుకోకపోయినట్లయితే నిన్ను నిర్బంధించవలసివస్తుంది. అనవసరంగా ఆ పరిస్థితి రానివ్వకు!' యంత్రంలాగ చెప్పాడు ఆ వ్యక్తి.

* * *

'ఏదో అడవిలోనో దిగితే ఏ పులో, సింహమో పట్టుకుపోయిందేమో?' అన్నాడు దామోదరరావు రామలింగంతో.

'ఏ మొహం, ఇక్కడ పులులూ సింహాలూ ఎక్కడరా! ఇదేదో పెద్ద విచిత్రంగానే ఉంది. పేపర్లో ఎడ్వర్టయిజ్మెంట్ వేశాము కదా! ఎవరో ఏదో చెప్పకుండా ఉంటారంటావా?'

* * *

ఆ విమానంలో పదిమంది ఉన్నారు. ఇంకా అయిదుమందికి సరిపోయే ఖాళీ, సౌకర్యాలు ఉన్నాయి. మూర్తి కూడా తక్కిన ప్రయాణీకులలాగే తన సీటు బెల్టు వేసుకుని కూర్చున్నాడు. విమానం లోపలి యంత్రాల మోత విపరీతంగా పెరిగింది. దాని కదలికలకి వళ్ళంతా అదిరిపోతున్నట్లనిపించింది అతనికి. కొన్ని నిముషాల తర్వాత విమానం పయికి లేచినట్లనిపించింది. అతి వేగంగా లేవటంవల్ల కొంతసేపు చాలా బాధపడ్డాడు. ఒక అరగంట గడిచింది. తర్వాత అక్కడికి తనతో మాట్లాడిన వ్యక్తి వచ్చాడు. అతనిపేరు 'హామా' అని మూర్తికి తెలిసింది. ఆ విమానం ముఖ్యాధికారి పేరు 'సెబు'ట. తక్కినవారి కొందరిపేర్లు హామా చెప్పాడు కాని కొత్తగా ఉండటంచేత అవి మూర్తికి తలకి ఎక్కనే లేదు.

'విమానం పూర్తిగా బాగుపడలేదు. మామూలు వేగంలో వెళ్ళలేకపోతున్నాము. అయినా, ఇటొచ్చి చూడు, మీ భూగోళం ఎంత స్పష్టంగా కనిపిస్తోందో!' అన్నాడు ఒక టెలివిషన్‌వంటి యంత్రం చూపిస్తూ.

'పెద్ద చంద్రగోళంలాగ ఉంది!' ఎన్ని బొమ్మలు, ఫోటోలు పత్రికలలో పడినవి చూసినా వింత కాంతితో వెలుగుతూ కనిపించిన భూగోళాన్ని చూసేవరికి మూర్తి

గొంతుకలో ఏదో ఇరుక్కున్నట్లయింది.

'అదిగో మా దేశం!' లేత నీలం, ఆకుపచ్చ, ఊదారంగులతో ముదురు నీలం కలిసి ఉన్న ఖండాలు, సముద్రాల రేఖలలో భారత దేశం ఆకారం బడిలో చూపించే గోళాల నమూనాలలో కనిపించే ఆకారంలాగే ఉంది!

'మా ప్రపంచంలో వారూ త్వరలో చంద్రమండలానికి వెళ్ల బోతున్నారు తెలుసా?' అన్నాడు సూరి కొన్ని క్షణాల మౌనం తర్వాత.

'విన్నాము! మా గ్రహం చుట్టూ నాలుగు ఉపగ్రహాలు నిత్యమూ తిరుగుతూ ఉంటాయి. కొన్నివేల సంవత్సరాల క్రితమే వాటిలో మేము స్థావరాలు ఏర్పరుచుకున్నాము. మా అంతరిక్షయానం చాలా పురోగమించింది— మీవాడు సాధించిన దానితో పోలిస్తే. ఈ విమానం గంటకి కొన్ని వేల కిలోమీటర్ల వేగంతో ఆకాశంలో వెళ్ళగలదు, లేదా ప్రత్యేకమయిన ఏర్పాట్లతో కాలంలో కూడా ప్రయాణం చెయ్యగలదు. ఈ రకం గమనం గురించి మీ శాస్త్రజ్ఞులు కనిపెట్టి ఉంటారు.'

'అవును, అయిన్‌స్టెయిన్ అనే ఆయన దీనిని గురించి కొన్ని సిద్ధాంతాలని ప్రతిపాదించాడని చదివాను. నా చిన్నప్పుడు హెచ్. జి వెల్స్ అనే బ్రిటిష్ రచయిత 'టయిమ్ మెషీన్' అనే పుస్తకం చదివాను. అందులో కాలంలో గమనం గురించి ఎంతో బాగా రాశాడు! మనం కూడా ఆరకం ప్రయాణం చేస్తామా?' అని కుతూహలంతో అడిగాడు సూరి. ఇదంతా ఒక కల యేమో అనే అనుమానం సూచాయగా కలుగుతున్నా దానిని అణగ దొక్కి వేశాడు. తన మామూలు ప్రపంచం ఇప్పుడు ఎంతో దూరంగా అనిపిస్తోంది. ఉక్స్ఎ గ్రహవాసులు వింతగా కనిపించటం లేదు. ఆకారంలో చిన్న భేదాలు, మాట తప్ప ఇంచుమించు మనుష్యులలాగే ఉన్నారు. హామా దగ్గర ఎన్నో కొత్త విషయాలు అడిగి తెలుసుకోవాలని ఆరాటంగా ఉంది సూరికి.

'విమానం పూర్తిగా బాగుపడలేదని చెప్పాను కదూ? లేకపోతే ఆకాశంలో బదులు కాలంలోకి మారి పోయేవారమే ... మీ సూర్యమండలంలో ఒక ఎర్రటి గోళం ఉంది. అక్కడ దిగి అవసరమయిన మరమ్మత్తులు చేసుకోవటానికి నిశ్చయించుకున్నాము. మా లోకానికి రేడియో సందేశం ఒకటి పంపాము. జవాబు రావటానికి ఒకటి రెండు రోజులు పట్టవచ్చు. మామూలు రేడియో ప్రసారాలు దానికి చాలవు వేగం మరీ తక్కువ! ప్రత్యేకమయిన కిరణ ప్రసారం వాడుకుంటాము...'

'మరి వేగం తగ్గి ప్రయాణ కాలం అధికం అయినప్పుడు ఆహారం, గాలి వంటి సౌకర్యాలకి ఇబ్బంది కాదా?' సూరికి హటాత్తుగా అనుమానం కలిగింది.

'వస్తుంది! నిజం చెప్పాలంటే ఇప్పటికే మన పరిస్థితి ఏమీ బాగాలేదు. కాని నేను చెప్పిన గ్రహం - దానిని ఇంగ్లీషులో మార్స్ అంటారనుకుంటాను — చేరేదాకా ఎలాగో అలా సద్దుకోవచ్చు. మీలాగే మేమూ ప్రాణవాయువు పీలుస్తాము. మా దేహ స్వభావం కూడా ఇంచుమించు అటువంటిదే కాని కృత్రిమ ఆహారాలకి అలవాటు పడ గలిగాము త్వరలో నీకూ రుచిచూపిస్తాను.'

హామా ఏదో అనబోతూ ఉండగా వారి విమానం అమాంతం ఒక కుదుపు ఇచ్చింది. దాని వేగానికి తట్టుకోలేక సూరి పడ్డాడు. ఇంతలో వారున్నగదిలోని లవుడ్ స్పీకర్లో నుంచి శబ్దాలు కొన్ని, ఏవేవో మాటలు వినిపించాయి. గోడమీద చెయ్యిపెట్టి పడిపోకుండా నుంచున్న హామా మాత్రం దానిని వింటూ కంగారు పడ్డట్లు కనిపించాడు.

'సూరి! త్వరగా లేచి నీ సీట్లో కూర్చో పరిస్థితి ప్రమాదంగా ఉందట! X—! X X X— !!! ?' తత్తరపాటులో హామా తనభాషలోకి మారిపోయాడు.

* * *

'వెన్నెల చూడరా ఎంత బావుందో! పాపం, సూరి ఒకసారి వెన్నెలగురించి కవిత్వం రాస్తే వాడ్నెంత ఏడిపించాము! వాళ్లమ్మా, నాన్నతో చెప్పి ఇంజనీరింగ్ మాన్పించి లిటరేచరులో చేర్పిస్తామని అన్నాము గుర్తుందా?' వంతెన మీద నుంచుని పాదరసంలాగ మెరిసి పోతున్న నదిలోకి చూస్తూ అన్నాడు.

'వాడికసలు అంతరిక్ష యానమంటేనే పిచ్చి! ఎప్పటికయినా స్పేస్ ట్రావెల్ అంతర్జాతీయం అయితే అందులో ఏలాగయినా వెళ్ళటానికి ప్రయత్నిస్తానని అంటూ ఉండేవాడు ... వాళ్లతాతయ్య మాత్రం మనిషి ఛస్తే చంద్రలోకం చేరు కోతులనే వాడిస్తాడు. మా తాతయ్య ఆర్బిటర్లూ, స్పోట్నిక్లూ అంతా మోసం అంటాడు!...'

* * *

'అయితే ఇప్పుడేమి చేద్దామనీ?' అనడిగాడు సూరి మళ్ళీ. ఈ ప్రశ్న ఎన్నిసార్లు వేశాడో లెక్కలేదు. హామా సమాధానం ఇవ్వలేదు. ఇద్దరూ చిన్న టాంకు వంటి వాహనంలో చంద్రగోళం మీద ఒక లోయలో కూర్చుని ఉన్నారు. అప్పటికి చీకటిపడింది. కాని, ఆకాశంలో ఉజ్వలంగా వెలిగే భూమి 'వెన్నెల'లో ఇరువయిపులా ఉండే రాతికొండలు భయంకరంగా, అందంగా కనిపిస్తున్నాయి.

వారి విమానం చెడిపోవటంతో దాని అధికారి చోదకుడు, ఇంజనీరు—వీరిద్దరి తోనూ అత్యవసరంగా సంప్రదించి దిగటానికి సౌకర్యంగా ఉన్న చంద్రగోళంమీద దింపటానికి నిశ్చయించుకున్నారు. కొంచెం కష్టంమీద విమానాన్ని చంద్రగోళంమీద దింపారు. మరమ్మత్తు సాగుతూ ఉండగా నెబు హామాకీ, సూరికీ ఒకసారి బయటికి వెళ్లిరావటానికి అనుమతి ఇచ్చాడు. బయట తిరిగి రావటం కోసం చిన్న టాంకు వంటి బండి ఒకటి ఉంది. అది నిజానికి జెట్‌ల వల్ల నడిచే బండి. అవసరానికి టాంకులకి ఉండేటటు వంటి చక్రాలు, పట్టీలు కూడా ఉన్నాయి. భూమి మీద కాలానికి మనవారు రెండు గంటలకి సరిపోయే వ్యవధి ఇచ్చి తిరిగి వచ్చెయ్యమన్నాడు కాప్టెన్ నెబు. చిన్న బండికీ విమానానికి మధ్య రేడియో సౌకర్యం ఉంది.

సూరి, హామా జాగ్రత్తగా విమానం దిగిన ప్రదేశం చుట్టూ తిరగటం ప్రారంభించారు. ఎటు చూసినా చెట్టుచేమ లేని రాతి కొండలు. స్తంభించిపోయిన అగ్ని పర్వతాలు, ఊహకి అందనంత పూర్వకాలంలో చిత్రవిచిత్రంగా గడ్డకట్టుకు పోయిన శిల కలలో కూడా ఇంత వింత ప్రకృతి స్వరూపం చూడలేదనుకున్నాడు సూరి.

'ఇంత కన్నా విచిత్రమయిన గోళాలు చూశాను. బురద సముద్రాలూ, జంతువులని తినే చెట్లూ మన అంత ఉన్న పక్షులూ — ఒకటేమిటి!' అన్నాడు హామా సూరి తన ఆశ్చర్యాన్ని ప్రకటిం

చగా. 'ఒక గంట అయింది. ఇంకొక గంట ఉంది. మరమ్మత్తు ఎంతదాకా వచ్చిందో నెబుని అడుగుతాము!'

హమా తన భాషలో ఏదో అన్నాడు రేడియో మయిక్రోఫోన్‌లోకి. కొంత సంభాషణ జరిగింది. ఇంతలో అతని సాధారణ ధోరణి మారిపోయి ఒక చిన్న కేక వేశాడు. అతనితో కొంత పరిచయం కలిగిన మూరికి అతని ముఖంలో ఆశ్చర్యం, భయం అందోళన కనిపించాయి.

'ఏమయింది ?' అని అడిగాడు.

'అదే అర్థం కావడంలేదు ! నెబాతో మాట్లాడుతూనే ఉన్నాను. ఒక పెద్ద శబ్దం అయింది. ఆ తర్వాత పూర్తి నిశ్శబ్దం ! ఎందుకయినా మంచిది వెనక్కి తిరిగి వెళ్లిపోదాం...'

బండిని వెనక్కి తిప్పారు. ఒక చిన్న లోయలో మలుపు తిరగగానే వారి కంటికొక భయంకర దృశ్యం కనిపించింది. వారి విమానం తునాతునకలయి పొగలు కక్కుతూ ఉంది. ఆ బీభత్సం మధ్య వారికి చాలా పెద్ద బండ వంటిది ఒకటి కనిపించింది.

'పెద్ద ఉల్క ఒకటి రాలి ఉంటుంది. ఎంత ప్రమాదం జరిగింది ! కోటికొక ఉల్కకూడా ఇలా ఇంతమందిని నేల విూద చంపి ఉండదు...' అంటూ మొదలుపెట్టిన హమా క్రమంగా తన భాషలోకి మారిపోయాడు. మూరికి కూడా ఎవరో ఆప్తులు పోయినట్లనిపించింది. జాగ్రత్తగా విమానాన్ని పరిశీలించారు. ఆ బీభత్సంలో వారికి ఏదీ మిగిలినట్లు కనిపించలేదు. ఇక తక్కినవారి కోసం వెతికే లాభంలేదని నిశ్చయించాడతను మూరి.

ఎంతసేపు అలా ఉండిపోయారో మూరికి తెలియలేదు కాని అప్పుడప్పుడు 'ఇప్పుడు ఏం చేద్దాము?' అని అడిగేవాడు. తన దుఃఖంలో మునిగి ఉన్న హమా అతన్ని ముందు అంతగా పట్టించుకోలేదు కాని చివరికి, 'వీలయినంత కాలం ఇలా ఇక్కడ ఉండిపోదాము; లేదా బయటికిపోయి ప్రాణాలు వదులుకుందాము...' అన్నాడు.

'అదేం మాట ? అంత తేలిగ్గా ఆశ వదులుకుంటే ఎలాగ ? ఇంత విర్మానుష ప్రదేశంలోనూ ఎక్కడో మన బండిని దాచుకునే చోటు ఉండకపోదు. ఇక్కడే ఇలా

దూరప్రయాణం

ఉంటే మనవిూదా ఒక రాయి పడవచ్చు కదా ?'

* * *

'చూశావా మనవాడు 'ఇన్టర్ ప్లానెటరీ ఎసోసియేషన్'లో చేరాట్ట! మనకి చెప్పనే లేదు!!' హాస్టల్లో మూరి రూమ్‌మేట్ శ్యామలరావు కార్డు ఒకటి చదివి దాన్ని రామలింగానికి అందచేస్తూ అన్నాడు.

'చంద్రుని కెక్కలేనమ్మ గ్రహానికే మెక్కుతుంది? ముందు 'మూన్ ట్రావెలర్స్ ఎసోసియేషన్' పెడితే సరిగ్గా ఉండేది!' అన్నాడు నాగరాజు.

'త్వరలోనే ఎపొలో ప్రాజెక్టుని అమెరికన్లు ప్రయోగిస్తారుట — అంతలోనే రష్యన్లు కాస్త ఆ పని చేస్తారేమో!' శ్యామలరావు అన్నాడు.

'అప్పటికయినా మనవాడు దొరుకుతాడంటావా? మూరి వాళ్లమ్మ పాపం చాలా బెంగ పెట్టుకుంటోందిట...'

* * *

'ఆ గుహలోకి వెడదామా?' అని అడిగాడు మూరి. కొన్ని గంటలు తిరిగిన తర్వాత ఒక పెద్ద కొండలో గుహ ఒకటి కనిపించింది.

'ప్రాచీన మానవుడు గుహవాసి కదా! మన స్వభావం ఎక్కడికి పోతుంది?' హమా పరిహాసంగా మాట్లాడుతున్నాడని మూరికి తెలుసు.

జాగ్రత్తగా వాహనాన్ని గుహ వద్దకి



తీసుకుపోయాడు హమా. చాలా లోతుగా ఉన్నట్లుంది. అవతలి వయిపు గోడ కనిపించటం లేదు. హమా లైట్లు వేశాడు.

'ఇదేమిటి ! కలకంటున్నానా? నేను చూసేదీ నీకూ కనిపిస్తోందా!' మూరి కళ్లు నులుముకుంటూ అన్నాడు.

'కలకాదు నిజమే...'

గుహ సుమారు వంద అడుగుల లోపల బాగా వెడల్పయి లోపల మహామందిరం వంటి ప్రదేశం ఉంది. ఈ మందిరం పొడుగు కొన్ని వందల గజాలు, వెడల్పు కొన్ని వందల గజాలు, ఎత్తు కనీసం వంద గజాలు ఉంది. దీనంతటికీ మధ్య బోర్లించి ఉన్న బూర్లె మూకుడు వంటి పెద్ద 'గాజు' నిర్మాణం ఉంది. దాని పరిమాణాలు ఎత్తు సుమారు ఏభయి అడుగులు. వెడల్పు సుమారు మూడు, నాలుగు వందల అడుగులు ఉంది. స్వచ్ఛమయిన గాజు లోపల ఏవో నిర్మాణాలు అస్పష్టంగా కనిపిస్తున్నాయి. అనుమానంగానే తమ బండిని గాజు మూకుడు దగ్గరికి తీసుకుపోయాడు హమా.

'లోపలికి వెళ్లేందుకు తలుపదిగో! లోపలివన్నీ ఏవో పవర్ హౌస్‌లాగ కనిపిస్తున్నాయే!!'

'ఇంత దూరం వచ్చిన తర్వాత ఇక సందేహించి లాభంలేదు. ఈ సూట్లు వేసుకుని బయటికి దిగి దానిలోపలికి వెళ్లటానికి ప్రయత్నిద్దాము రా!' అన్నాడు హమా, మూరి ఉత్సాహంగా అన్న మాటలకి సమాధానంగా.

పది నిముషాల లోపల ఇద్దరూ అంతరిక్ష వస్త్రాలు ధరించి గాజు నిర్మాణం తలుపు ముందు నుంచున్నారు. మూరి సంకోచం లేకుండా చెయ్యిచాపి తలుపు పిడిని పట్టుకులాగాడు. సునాయాసంగానే తలుపు తెరవగలిగాడు. ఇద్దరూ లోపలికి అడుగు వేశారు. అది చిన్నగదిలాగ ఉంది. ముందు మరొక తలుపు కనిపించింది.

'ఇది వాయు బంధం వంటిది. వెనక తలుపు మూసుకోనీ !' అన్నాడు హమా రేడియో ద్వారా. మూరి వెనక్కి తిరిగి చూశాడు. తలుపు మూసుకుంది. వెంటనే ఆ గది ఒక పిలం వెలుగుతో నిండిపోయింది. కొన్ని క్షణాలు గడిచాయి.

'ఇక్కడ గాలి ఉంది ! ప్రాణవాయువు

ఉన్నట్లే చూపిస్తోంది ఈ మీటర్! 'హామా తన అంతరిక్షవస్త్ర సామగ్రితోబాటే వచ్చే మీటర్ ఒకదానిని ముందు పట్టుకుని పరిశీలిస్తూ అన్నాడు. 'పీడనం కూడా సరిగ్గానే ఉంది!!'

సూరి తన తల కప్పు తీసివేశాడు. గాలిలో ఏదో రసాయనం వాసన ఉన్నప్పటికీ పీల్చటానికి సరిగ్గానే ఉన్నట్లుంది.

పదిహేను నిముషాల తర్వాత ఇద్దరూ లోపల ఒక చిత్రపటం ముందు నుంచున్నారు. అది వారు నుంచున్న గాజు నిర్మాణానికి సంబంధించినదేనని స్పష్టంగా తెలుస్తూనే ఉంది.

'ఈ భాష నాకు తెలుసు!' అన్నాడు సంతోషంగా హామా పటంలోని అక్షరాలని కొన్నిటిని చూసి. 'ఇది ఒకప్పుడు అంతరిక్ష యానంలో మా ప్రాంతంలో వివిధ గ్రహాల వాళ్లు వాడేవాళ్లు. తర్వాత ఇది ఒక గ్రహం వారిదని, అందరిమీదా రుద్దటం అన్యాయమని కొందరు పోట్లాడారు! ఇది మా భాష కాదు కాని చాలాగ అంతరిక్షయానం తరుచుచేసే వారందరికీ ఏదో కొంత రాకుండా ఉండదు...'

* * *

'ఇలా చంద్రమండలం మీద — పైగా కొండ గర్భంలోపల!— కొన్ని వేలకి వేల ఏళ్ళముందు ఎవరో ఒక లోకంవారు ఎందుకో కట్టుకున్న ఈ భవనంలో మనం ఇలా అన్ని సౌకర్యాలూ అనుభవిస్తున్నామంటే నాకే నమ్మబుల్లా లేదు!' అన్నాడు సూరి. ఇద్దరూ లోపల ఒక గదిలో కూర్చుని ఒక వింత పానీయాన్ని తాగుతూ, వింత ఆహారాన్ని తింటూ కూర్చున్నారు. ఆ భవనంలో వాతావరణం, ఆహారం, పానీయాలూ అన్నీ కృత్రిమంగా తయారయ్యేవే. హామా చెప్పిన దాని ప్రకారం అప్పటికి సుమారు ఏభయి వేల సంవత్సరాల క్రితం చంద్రమండలంలో ఒక గ్రహంవారు రహస్యంగా కట్టుకున్న స్థావరం అది. అక్కడ అణ్వస్త్రాలు కొన్ని దాచి ఉంచాలని వారి ఉద్దేశం. చివరికి వారి పథకం నెగ్గలేదు కాని స్థావరం రహస్యంగా అలాగే ఉండిపోయింది. అందులో ఉన్న కొందరూ క్రమేణా నశించి ఉంటారని హామా ఊహ. కాని, అసలు స్థావరం నిర్మాణం చాలా కట్టుదిట్టంగా ఉండటంవల్ల, లోపల స్థాపించిన యంత్రాలు చెక్కుచెదరకుండా పని చెయ్యటంవల్ల ఆ కృత్రిమ నగరం అలాగే ఉండిపోయింది. దాని నిర్వాహకులు సాంకేతికంగా ఊహించరానంతగా అభివృద్ధి చెందినవారయి ఉంటారని సూరి గ్రహించాడు.

'అవును, కాని ఇలా ఈ గుహలో ఎంత కాలమని ఉండగలం?' హామా ప్రశ్నవేశాడు.

'గత్యంతరం లేదు కదా! లోపల వెతుకుదాము. రేడియో ప్రసారం వంటి దేదయినా వీలయితే సందేశాలు పంపిద్దాము. లే, హామా! పని మొదలుపెడుదాము రా...'

* * *

'హారే, దామోదరం! ఈ వార్త చూశావా? చంద్రమండలయానం అనుకున్న దానికంటే తొందరగా అవుతుందిట! ఆరు నెలల్లో మొదటి రాకెట్ బయల్దేరుతుందిట!!' శ్యామలరావు ఒకరోజు అన్నాడు.

'అరె! అలాగా? మన సూరే కనక ఇక్కడిప్పుడుంటే ఎంత సంతోషించేవాడో కదా! వాళ్ల తాతయ్యతో కాసిన పది రూపాయల పందెం గెలుచునే కాలం దగ్గిరికొచ్చిందన్నమాట...'

* * *

'ఈ యంత్ర పరికరాన్ని అర్థం చేసుకుని పని చేయించే సామర్థ్యం నాకు లేదు. ప్రయత్నిద్దాము కాని, కొన్ని సంవత్సరాలకిగాని ఏదీ తెలియదేమో ..' హామా అన్నాడు కొంచెం నిస్పృహతో.

'తప్పకుండా ప్రయత్నిద్దాము! పదిరి పెడ్తే ఎలా? రోజూ కావలసినంత ఆహారం ఎలా దొరుకుతుందో కనిపెట్ట గలిగాము. ఇక్కడి రేడియో ప్రసార యంత్రంతో వీలయినన్ని పరిశోధనలని జరుపుదాము...' లోపల సందేహంగానే ఉన్నా బయటికి ధైర్యంగా మాట్లాడాడు సూరి.

* * *

'ఐక్యరాజ్య సమితి, సెప్టెంబర్ 21: —అధ్యక్షుడు శ్రీ—ఈ రోజు ఐ. రా. స. సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ పై వారం చంద్ర మండలంలో దిగిపోయే తమ అంతరిక్ష నావికులు తప్పకుండా అక్కడ ఉంటున్న శ్రీయుతులు హామా, సూరిలని కలుసుకోగలరని ఆశిస్తున్నామన్నారు. భూమి, చంద్రమండలాల మధ్య రేడియో ప్రసార సౌకర్యం ఏర్పడింది కాబట్టి అంతరిక్ష నావికులకి ఇది చాలా సౌకర్యంగా ఉండగలదన్నారు. ఇంకా శ్రీ— ......'

—గ.